# షిర్డిలో ఆరతుల తేది 10. 12. 1910న ప్రారంభం

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



## షిర్డిలో ఆరతుల తేది 10. 12. 1910న ప్రారంభం:

ఈ హారతులు ఎప్పటి నుండి ప్రారంభించినది, ఏవిధంగా ఇచ్చేది సరియైన తేది. సమాచారం తెలియుటలేదు. సాయి సచ్చరిత్రననుసరించి తేది 10. 12. 1910న చావడిలో హారతులు పారంభామైనవని తెలియుచున్నది. దాదాసాహెబ్ ఖపర్డే గారు మొదటిసారిగా తేది 05. 12. 1910న షిర్డీ వచ్చి తేది 12. 12. 1910 వరకు ఉన్నారు. అప్పుడు షిర్డీ లో ఉన్నప్పటి తన దినచర్య డైరీలలో వ్రాసుకున్నారు. దానిలో తేది 06. 12. 1910న బాబా చావడికి వెళ్ళినట్లు, అలా వెళ్ళినప్పుడు ఊరేగింపుతో గొడుగు, వెండికర్ర చామరములు మొదలగు వాటితో వెళ్ళారని, రాధాకృష్ణమాయి దీపములతో వచ్చినదని, ఆమెను కొంచం దూరంలో తాను చూచానని, చావడి బాగా అందంగా అలంకరించబడినదని" వ్రాసియున్నారు. కనుక అప్పటికి చావడి ఉత్సవం, బాబా రోజు విడిచి రోజు చావడిలో నిద్రించుట జరుగుచున్నట్లు స్పష్టమైనది. కాని అక్కడ రాత్రి, ఉదయం హారతి జరిగినట్లులేదు. అతను డైరీ లో తేది 10. 12. 1910న చావడిలో హారతులు పారంభామైనట్లు ప్రస్తావించలేదు. కనుక ఈ ఆరతులు ఆ తేది తరువాతనే ప్రారంభమయియుండాలి. మళ్ళీ తేది 06. 12. 1911న ఖపర్డే షిర్డీ వచ్చినప్పుడు తేది 07. 12. 1911 రాత్రి శేజారతి, తేది 08. 12. 1911 ఉదయం కాకడారతి పాల్గొన్నట్లు వ్రాసియున్నారు.

## బాబాకు ప్రధమముగా ఆరతి ఇచ్చినవారు తాత్యాసాహేబ్ నూల్కర్:

తాత్యాసాహేబ్ నూల్కర్ 1909లో మొదటిసారి షిర్డీ వచ్చారు. బాబా సముఖములో మొట్టమొదటి ఆరతి ఇచ్చినది నూల్కరే. ఈ విషయం శ్రీ సాయి శరణానంద ఇలా

చెప్పారు. “మహాల్సాపతి, నానాసాహేబ్ చందోర్కర్ కుమారడు మహాదేవ్ మాత్రమే బాబాను పూజించేవారు. తరువాత ఆరతి ఇచ్చు పద్దతి ప్రారంభమైనది. ఉదయం కాకడ హారతి, రాత్రి శేజ ఆరతి చావడిలో నిర్వహించబడేవి. ద్వారకామాయిలో మధ్యాహ్న ఆరతి మాత్రం ఇవ్వబడుచుండేది. నూల్కర్ గారు మొట్ట మొదటగా ఈ అరతులను ఇచ్చుట ప్రారంభించిరి.” అదేవిధంగా దీక్షిత్ గారు కూడా “తాత్యాసాహెబ్ నూల్కర్ మొదటిసారి బాబాకు ఆరతి ఇచ్చారు. అంతకు ముందు ఎవరు ఇవ్వలేదు” అని చెప్పిరి. కనుక షిర్డిలో బాబా సముఖములో మొదటగా ఆరతి ఇచ్చినది తాత్యాసాహెబ్ నూల్కర్ అనునది స్పష్టం. ఇతను ఎంతో భక్తి ప్రపత్తులతో ఆరతి ఇచ్చేవారు.

**బాబా సముఖంలో ఆరతులు ఇచ్చినవారు:-**

1. తాత్యాసాహెబ్ నూల్కర్:- సరియేనా తేది తెలియనప్పటికీ 10.12.1910 తరువాతనే తాత్యాసాహెబ్ నూల్కర్ మొదటగా అరతులను ప్రారంభించారు. 1911 మార్చిలో ఆయన చనిపోయేవరకు ఈ ఆరతులు కొనసాగించారు.

2. మేఘ శ్యాముడు:- నూల్కర్ మరణానంతరం ఇతను బాబా సముఖంలో ఆరతులు ఇవ్వడం ప్రారభించాడు. 19.03.1911 నుండి అతను దేహత్యాగం చేసిన 1912 జనవరి 19 కి మూడు రోజుల ముందు వరకు ఇచ్చాడు. ఇతను ఆరతి ఇచ్చే సమయమున ఒంటి కాలుపై నుంచుని, తల కదలించకుండా ఆరతి ఇచ్చేవాడు. 19.01.1912న తెల్లవారుజామున 4 గంటలకు మేఘుడు చనిపోయాడు. మూడు రోజుల ముందు మేఘుడు ఆరతి ఇస్తుంటే ఇదే మేఘుని చివరి ఆరతి అని బాబా చెప్పారు.

17.01.1912న కాకడ ఆరతి బాపుసాహేబ్ జోగ్ ఇచ్చాడు.

18.01.1912న మధ్యాహ్న ఆరతి సీతారామ్ ఇచ్చాడు. అదేరోజు శేజ ఆరతి కూడా సీతారామ్ ఇచ్చాడు.

3. 19.01.1912న కాకడ ఆరతి బాపుసాహేబ్ జోగ్ ఇచ్చాడు. ఆరోజు జోగ్ ఆరతి ఇవ్వటం ప్రారంభించి బాబా దేహానంతరం వరకు ఇతనే ఆరతులు ఇస్తూ ఉండేవాడు.

4. బాబా 15.10.1918 మంగళవారం దేహత్యాగం చేసిరి. బుధవారం ఉదయం షిర్డీ నివాసి శ్యామా మేనమామయగు లక్ష్మణమామాజోషి కి బాబా స్వప్న దర్శనమిచ్చి చేయిపట్టుకొని లాగి "త్వరగా లెమ్ము జోగ్ నేను మరణించానని అనుకుంటున్నాడు. అందుకే ఆరతి ఇవ్వడానికి రాదు. అందువలన నీవు వచ్చి పూజచేసి కాకడ అరతినిమ్ము" అని చెప్పిరి. వెంటనే లక్ష్మణమామాజోషి బాబా చెప్పినట్లు పూజ ద్రవ్యములతో మశీదుకు వచ్చి అక్కడ ఎవరు అడ్డు చెప్పిన లెక్కించక బాబా దేహానికి పూజ, ఆరతి చేసినాడు. ఆరోజు మధ్యాహ్న ఆరతి ఎప్పటి వలె జోగ్ పూజ ద్రవ్యములతో అందరితో కలిసి వచ్చి ఆరతి ఇచ్చినాడు.

ఇచ్చట గుర్తించవలసినది ఏమిటంటే, ఆయన తన దేహం త్యజించుట వలన తమ అవతార సమాప్తి కాదని అది ఇంకా కొనసాగించబడుచునే ఉన్నాడని, అరతులను ఆపవలసిన పని లేదని గుర్తింపు చేసి ఆచటి వారి అనుమానములను తొలగించిరి.

బాబా దేహదారిగా ఉన్నంతవరకు ద్వారకామాయిలో మధ్యాహ్న ఆరతి ఒక్కటే జరుగుచుండేడిది. ముందుగా మశీదులో గంట మ్రోగేడిది. అప్పుడు భక్తులందరూ మశీదులో చేరేడివారు మొదటగా బాబాను గంధాక్షతలతో పుజించేడివారు. బాబా తమ ఆసనంపై చిలుం గొట్టంతో కూర్చొని యుండేడివారు. మశీదు లోపల స్త్రీలు నిలిచి యుండేడివారు. పురుషులు మశీదు ముందు ఖాళీ స్థలంలో నిలిచేడివారు. అప్పుడు జోగ్ బాబా ఎదుట నిల్చుని భక్తీ ప్రపత్తులతో కుడి చేతిలో ఐదు వత్తుల అరతిని పట్టుకొని ఆరతి ఇచ్చుచు, ఎడమ చేతిలో ఒక గంటను పట్టుకొని మ్రోగించు చుండేడివాడు. ఆరతి పాటలను పాల్గొన్న భక్తులందరూ పెద్దగా క్రమపద్దతిలో కలిసి పాడెడివారు. ఆరతి పూర్తీ అగు సమయమున పాల్గొన్న వారందరూ ఉచ్చ స్వరంతో “శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాధ మహారాజ్ కీ జై” అని ఎలుగెత్తి చాటేవారు. చివరిగా జోగ్ బాబాకు కర్పూర ఆరతి ఇచ్చి బాబాకు పటిక బెల్లమును నైవేద్యంగా పెట్టేవారు. బాబా చేయి చాపగా జోగ్ ఆ పటిక బెల్లంలో కొంత భాగం బాబా చేతిలో పెట్టి, మిగిలినది అచట ఉన్న వారందరికి ప్రసాదముగా పంచి పెట్టవాడు.

మధ్యహ్న ఆరతి అయిన పిమ్మట బాబా మశీదు బయటకు వచ్చి మశీదు ముందు గోడ ప్రక్కన నిలబడి ప్రేమతో భక్తులకు ఊధి ప్రసాదము పంచి పెట్టేడివారు. బాబా భక్తుల చేతులలో పిడికెళ్ళతో ఊధి పోయుచు, వారి నుదుట తమ చేతులతో ఊధి ని పెట్టిడివారు. “అన్నా! మధ్యాహ్న భోజనమునకు పొమ్ము!”, “బాబా! బసకుపో!” “బాపూ! భోజనము చేయుము” అని ప్రతి భక్తుని సాయి ఆదరముతో పలుకరించి ఇంటికి పంపేవారు. బాబా గోడ పక్కన నిల్చున్న స్థానములో ఇప్పుడు గుర్తుగా క్రింద మరియు 4 అడుగుల ఎత్తుగా గోడ కట్టి

ఆగోడపై చిన్న బాబా పాదుకలు భక్తులు నమస్కరించుకోవడానికి అనువుగా అమర్చారు.

ఈ మధ్యాహ్న ఆరతి జరుగుచున్నప్పుడు మశీదు ముందు ఇప్పుడు కూర్మ చిహ్నం ఉన్న చోట అందంగా అలంకరించబడిన శ్యామ కర్ణ గుఱ్ఱం కాళ్ళకు గజ్జలతో నిలబడి ఆరతి పాటకు అనుగుణంగా లయానుసారముగా శిరస్సు నూపుచు కాళ్ళను అడించేడిది. ఆరతి పూర్తీ కాగానే ద్వారకామాయి మెట్లపై తన ముందు కళ్ళు యుంచి బాబాకు వంగి నమస్కరించేది. బాబా ముందుగా దాని నొసటన ఊధి పెట్టి దీవించిన తరువాతనే ఇతరులకు బాబా ఊధి ఇచ్చేవారు. ఈవిధంగా అప్పటి ఆరతులు జరుగుచుండేవి. దీనిని గురించి చదువుతుంటేనే ఒళ్ళు గగుర్పోడుచుచుంటే అప్పుడు అందులో పాల్గొన్న భక్తుల ఆనందం వర్ణనాతీతము కదా!

బాబా దేహదారిగా యుండగా రోజు జరిగిన ఆరతులు మూడే. మధ్యహ్న ఆరతి ఒక్కటే మశీదులో జరిగేది. రోజు మర్చి రోజు బాబా చావడిలో పరుండు రోజు శేజారతి, మరుసటి రోజు కాకడ ఆరతి చావడిలో నిర్వహించబడేవి. సాయింత్రం ఆరతి మొదటిలో సాఠెవాడలో జరిగేడిది. తరువాత గురుస్థానములో కూడా జి. కే. దీక్షీత్ అను వారు సాయింత్రం ఆరతి చేసెడివారు. అటు తరువాత దీక్షిత్ వాడలో కూడా సాయింత్రం ఆరతి జరిగేడిది. ఖపర్డే మొదలగు భక్తులు ఇందులో పాల్గొనుట ఖపర్డే డైరీ లో చూడవచ్చు.

బాబా దేహనంతరం నాలుగు వేళల జరుగు ఈ ఆరతులు బూటివాడాలోని బాబా సమాధి వద్ద నిర్వహించబడుచున్నవి. ఉదయం గం. 4.30 నిమషాలకి కాకడ

ఆరతి, మధ్యాహ్నం గం. 12.00 లకి మధ్యాహ్న ఆరతి, సూర్యాస్త సమయమున సంధ్య ఆరతి, రాత్రి గం. 10. 30 నిమషాలకి శేజరతి జరుగుచున్నవి. సంధ్య ఆరతికి ఒక వత్తితోను, మిగిలిన మూడు అరతులకు ఐదు వత్తులతో ఆరతి ఇవ్వబడుచున్నవి. అరతులకు ముందు బాబాకు మరియు ఆయన సమాధిపై వస్త్రములు మార్చుదురు. నాలుగు వేళల ధూపం వేయుదురు. కాకడ ఆరతికి వెన్న నైవేద్యం, మధ్యహ్న ఆరతికి భోజనం మరియు రొట్టెల నైవేద్యం, సాయింత్రం మిఠాయిలు నైవేద్యం, శేజారతికి చపాతీలు నైవేద్యం పెట్టెదరు. అవి ప్రసాదముగా భక్తులకు పంచెదరు.

ఒకప్పుడు బాబా భీష్మను ఐదు లడ్డులు ఇవ్వాలి అని అడిగారు. అతనికి ఏమి అర్థం కాలేదు. మరుగోజు తెల్లవారగానే అతని హృదయంలో కవిత పెల్లుబికి వెంటనే రెండు పాటలు వ్రాసారు. కాని ఆ పై ఒక్కటి గూడా నడవలేదు. వాటిని బాబాకు సమర్పించగానే అతనినే పడి విన్పించామన్నారు. అతడు పాడక అతని తలపై చేయి పెట్టి ఆశీర్వదించారు. అతనికి మళ్ళి స్ఫుర్తి కలిగి మరి మూడు పాటలు వ్రాసి ఆయనకు వినిపించారు. అందుకే భావమెరిగి వాటిని పాడుకోవడం ఎంతో శ్రేయస్సుకరం. అవే మొదటి షిర్డీ హారతులు. సాయి ఇలా కోరి, తమ తపశ్శక్తి దారపోసి వ్రాయించుకుని దక్షిణగా తీసుకున్నవి. తర్వాత దాసగణు, మాధవ్ లు మరికొన్ని పాటలు చేర్చి నేటి షిర్డీ ఆరతులు కూర్చారు.

శ్రీ సాయినాథ సగుణోపాసన పుస్తకంలో శ్రీ సాయిబాబాకి చెందిన ఆరతులలో పాడుతున్న పాటలు, పురుష సూక్తం, శ్రీ సూక్తం, మంత్ర పుష్పమ్, శ్రీ లక్ష్మీఅష్టోత్తరం వంటి హిందూ మత సంప్రదాయాల నుండి కొన్ని సంప్రదాయ

శ్లోకాలు ఉన్నాయి. భక్తుల రోజువారీ ఆరాధన కోసం శ్రీ జి.ఎస్.ఖపర్డే 1922 వరకు ప్రచురణ యొక్క అన్ని ఖర్చులను భరించారు. బాబా మహాసమాధి తరువాత, ఈ పుస్తకం సమాధి మందిరంలో అధికారిక 'ది బుక్ ఆఫ్ డైలీ వర్షిప్' గా రూపాంతరం చెందింది. శ్రీ సాయిబాబా సంస్థాన్ 1923 నుండి సవరించిన ప్రచురణను చేపట్టింది.

శిరిడీ ఆరతి పుస్తకంలో మొత్తం ముప్పై పద్యాలు ఉన్నాయి. ఆ ముప్పైలో, కేవలం పదహారు మాత్రమే శ్రీ సాయిబాబా మీద కూర్చబడినవి. వేద శ్లోకం తప్ప మిగిలిన పద్నాలుగు సంప్రదాయ ఆరతి పాటలు మధ్యయుగానికి చెందిన మహారాష్ట్ర కవులు, సత్పురుషులు రచించినవి. పద్నాలుగు సాంప్రదాయ పాటలలో ఐదు సంత్ తుకారమ్ మహారాజ్; సంత్ నామదేవ్ మరియు సంత్ జానబాయిలు ఒక్కొక్కరు రెండు పాటలు; శ్రీ రామజనార్ధన్ స్వామి మరియు శ్రీ రామేశ్వర్ భట్ ఇద్దరు చెరొక పాట; మిగిలిన మూడింటిలో, ఒక వేద శ్లోకం మరియు రెండు ఇతర సంప్రదాయ ప్రార్థనలు ఉన్నాయి. శ్రీ సాయిబాబా పై ప్రత్యేకంగా వ్రాయబడిన పదహారు పాటలలో- తొమ్మిది, శ్రీ K.J. భీష్మ రచించినవి, మూడు శ్రీ దాసగణు మహారాజ్ వ్రాయగా మిగిలిన వాటిని శ్రీఉపసాని మహరాజ్, శ్రీమాధవ్ అడ్కర్, శ్రీమోహినిరాజ్ మరియు శ్రీB.V. దేవ్ ఒక్కొక్కటి రచించారు. భాషాపరంగా ముప్పై అరతి పాటలలో ఇరవై ఐదు మరాఠీలో, హిందీలో రెండు, సంస్కృతంలో రెండు మరియు ఒక పాట మరాఠీ, సంస్కృత ద్విభాషా సంపుటిలోని ప్రార్థన ఉన్నాయి.

ఇందులో బాబాను గురించి వ్రాయబడిన 16 పాటలు:

భీష్మ గారు వ్రాసినవి 9 పాటలు:

కాకడారతిలోని

1. 3వ పాట ఉఠా ఉఠా శ్రీ సాయినాధ గురు చరణ కమలదావా
2. 5వ పాట ఘేఉని పంచారతీ కరూ బాబాంచి ఆరతి.
3. 6వ పాట కాకడా ఆరతి కరీతో సాయినాధ దేవా.
4. 9వ పాట పభాతసమయీా నభా శుభరవి ప్రభా ఫాకలి.
5. 13వ పాట శ్రీ సద్గురుబాబాసాయి.

మధ్యాహ్న అరతిలోనివి

6. 3వ పాట జయదేవ జయదేవ దత్తా అవధూత.

శేజహరతి లోనివి

7. 4వ పాట జై జై సాయినాధ ఆతాపహుదావేమందిరీ హో.
8. 5వ పాట ఆతాస్వామి సుఖే నిద్రా కరా అవధూతా
9. 8వ పాట సాయినాధమహారాజ్ అతనా కృపాకరోగురు రాజా. (ప్రస్తుతం ఇది శేజారతి లో లేదు)

దాసగాణు మహారాజు గారు వ్రాసిన 3 పాటలు

10. సాయి రహమ్ నజర్ కరనా
11. రహమ్ నజర్ కరో అబ్ మోర్ సాయి
12. షిర్డీ మాఝే పండరీపుర సాయిబాబా రామావర

ఉపాసనీ మహారాజ్ గారు వ్రాసిన ఒక పాట

13. సదాసత్స్వరూపం (1911 లో వ్రాయబడినది)

మాధవ్ అడ్కర్ గారు వ్రాసిన ఒక పాట

14. ఆరతి సాయిబాబా సౌఖ్యదాతార జీవా

మోహిని రాజా గారు వ్రాసిన ఒక పాట

15. అనంత తులాతే కసేరేస్తవావే

బి. వి. దేవ్ గారు వ్రాసిన ఒక పాట

16. రూసో మమ ప్రియంబికా

ఇతరులు వ్రాసిన 14 పాటలు

తుకారం వ్రాసిన 5 పాటలు

1. జోడునియా కర చరణి

2. భక్తీచియా పోటీ బోద్ కాకడా జ్యోతి

3. శేజారతి లో ఓవాళు ఆరతి మాఝ్యా సద్గురునాధ

4. పాహే ప్రసాదా చీవాట

5. పావలా ప్రసాద ఆతా విఠో నిజావే

నామదేవ్ ప్రాసిన 2 పాటలు

6. ఉఠా పాండురంగా ఆతా దర్శనద్యాసకళా

7. ఉఠా ఉఠా సాధు సంత సదా అపులాలేహిత

జానాబాయి వ్రాసిన రెండు పాటలు

8. ఉఠాపాండురంగా ప్రభాత సమయోపాతలా

9. తుజకాయ దేఉ సావళ్యా మిభాయాతరీయో

రామజనార్ధన గారి ఒక పాట

10. ఆరతి జ్ఞాన రాజా మహా కైవల్య తేజా

రామేశ్వర భట్ వ్రాసిన ఒక పాట

11. ఆరతి తుకారమా స్వామి సద్గురుధామా

మిగిలిన పాటలు

12. వేద సంబంధమైన మంత్రపుష్పం

13. సంప్రదాయ ఆరతి పాటలు – భజన మొదలగు ఇతర పాటలు (హరేరామ రామరామ హరే, కర చరణ మొదలైనవి.)

పై పాటలన్ని సాయి ఆరతుల పుస్తకం సాయి సగుణోపాసన లో ప్రచురించబడినవి. ఈ సగుణోపాసనకు మూలకర్త శ్రీ కృష్ణ జోగేశ్వర భీష్మ. ఈ హారతులకు భీష్మ రూపకల్పన చేయగా, వాటిని సక్రమంగా నిర్వహించుటకు కృషి చేసిన వారు రాధాకృష్ణమాయి. సాయిని సేవించుటకు సాయి తత్త్వంలో ఈ అరతులకు మించినదిలేదు. సాయి భక్తులు, సాయి మందిర నిర్వాహకులు ఈ అరతులకు ప్రాధాన్యతను గుర్తించి వాటిలో పాల్గొని సాయి కృపకు పాత్రులగుదురుగాక

